నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్‌ను గెలిపించాలి

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్న బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ఓటర్లను కోరారు. ఈ మేరకు మంగళవారం మంత్రి వాకాటి శ్రీహరితో కలిసి వెంగళరావునగర్, మధురానగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల హామీలను నెరవేర్చుతున్నామని, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. నవీన్‌యాదవ్ గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి దిశగా పయనిస్తుంద, హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, మేకల రమేష్, ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, అస్లాం, కృష్ణ రాజ్‌పుత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఫెస్టివల్‌లో ప్రభుత్వ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): యూత్ ఫెస్టివల్‌లో కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో ఫోక్ డ్యాన్స్‌తో అదరగొట్టారు. దీంతో జిల్లా యూత్ క్లబ్ నుంచి అభినందనలు అందుకోవడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ వెంకటయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు హుస్నేన్ బేబీ, దీపిక, అంబిక, అక్షయ, మునిమాల, రేణుక, లక్ష్మి, శ్రీలత ఉన్నారు.

సీఎంను కలిసిన పట్లోళ్ల నాగిరెడ్డి



సీఎం రేవంత్ రెడ్డితో నాగిరెడ్డి తదితరులు

ఫతేనగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ-బ్లాక్ అధ్యక్షుడు, భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కూకట్‌పల్లిలో పార్టీ వ్యవహారాలు, భరత్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను సీఎంకు వివరించినట్లు ఆయన తెలిపారు. సీఎంను కలిసిన వారిలో పార్టీ నాయకులు బీఎన్ రెడ్డి, రాంచందర్, వెంకట్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. రూ.48 లక్షల నిధులతో మంగళవారం ఫతేనగర్ శివాలయం రోడ్డులోని బతుకమ్మ కోనేరు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో కోనేరు అభివృద్ధికి జీహెచ్‌ఎంసీ నిధులు మంజూరు చేసిందన్నారు. కోనేరు అభివృద్ధి పనులు పూర్తయితే ఫతేనగర్‌కు వచ్చి నివాసముండే బిహార్, చత్తీస్‌గఢ్, ఒడిశా వాసులు ఛట్‌పూజ, తెలంగాణ మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ వేడుకలకు వేదిక అవుతుందన్నారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్, రాము ముదిరాజ్, రాజూ ముదిరాజ్, శంకర్‌గౌడ్, రాము, కన్యరాజు, కంచి రాజ్‌కుమార్, జ్యోతి, శ్రవణ్, మల్లికార్జున్, కరుణాకర్, కుమారి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల మార్పుతో ఇబ్బందులు



గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

అల్లాపూర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీల నుంచి హైటెక్ సిటీ, మాదాపూర్ ప్రాంతాలకు వెళ్లేందుకు అప్రోచ్ రోడ్డు సరిగా లేకపోవటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియం పక్కనుంచి ఉన్న ఇరుకు సందులోనూ గాయత్రి నగర్, తులసి నగర్, లక్ష్మీ నగర్ పరిసర ప్రాంతాల వారు హైటెక్ సిటీకి వెళ్తుంటారు. అయితే గత రెండు రోజులుగా 100 ఫీట్ రోడ్డు వద్ద వాహనాల రాకపోకల నిబంధనలు మార్చడంతో నిత్యం అటుగా వెళ్లే వారు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయాన్నే ఆఫీసులకు, పాఠశాలలకు వెళ్లే వారికి ట్రాఫిక్ జామ్ కారణంగా తీవ్ర అసౌకర్యం కలుగుతుందని వాహనదారులు వాపోతున్నారు. గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు మాట్లాడుతూ.. అప్రోచ్ రోడ్డు సమస్య చాలా కాలంగా ఉందన్నారు. గాయత్రి నగర్, పరిసర కాలనీల ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని, ఇందుకు ప్రత్యామ్నాయంగా సున్నం చెరువు, రాక్ గార్డెన్ పార్కు మధ్య నుంచి ప్రతిపాదించిన రహదారి ఎమ్మెల్యే, కార్పొరేటర్ చొరవతో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న యువతి మెడలోంచి బంగారు గొలుసును అపహరించిన నిందితుడిని రామచంద్రాపురం పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం మాదాపూర్ జోన్ అదనపు డీసీపీ ఎస్.ఉదయ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్ చెరువులోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని తన తల్లితో కలిసి గత నెల 27న రామచంద్రాపురంలోని డైమండ్ పాయింట్ వద్దకు ఆటోలో వచ్చారు. నెల్లూరు వెళ్తున్న తల్లిని బస్సు ఎక్కించి తిరిగి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ఓ యువకుడు ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కెళ్లిపోయాడు. దీంతో యువతి మెడకు గాయమైంది. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రామచంద్రాపురం పోలీసులు సీసీ టీవీ కెమెరాలను పరిశీలించారు. ప్రత్యేక బృందాలతో గాలించి సంగారెడ్డిలోని శాంతినగర్ ప్రాంతానికి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే సయ్యద్ అబ్దుల్లా (31)ను అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి బంగారు గొలుసుతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డీసీపీ ఎస్.ఉదయ్ రెడ్డి తెలిపారు.

● గుంతలున్నాయి జాగ్రత్త..!





కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో రెండు చోట్ల రోడ్డు కుంగి గుంతలు ఏర్పడ్డాయి. రోజులు గడుస్తున్నా పట్టించుకునే వారే లేరు. ఈ ప్రాంతం జీహెచ్‌ఎంసీ బాలాజీనగర్ డివిజన్ (115) పరిధిలోకి వస్తుంది. కారు అయితే డ్యామేజీ.. టూ వీలర్, ఆటో అయితే ప్రయాణికులకు ప్రమాదం జరగడం ఖాయం. రద్దీగా ఉండే మార్గంలో మ్యాన్‌హోల్ తరహాలో రోడ్డు కుంగడం గమనార్హం. గుంతల దగ్గరకు వచ్చే సరికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనాలను మళ్లించుకుంటూ ప్రమాదాల బారినుంచి తప్పించుకుంటున్నారు. అధికారులు పరిశీలించి గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి)

మాగంటి సునీతను గెలిపించండి

● కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



ఎర్రగడ్డలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

బాలానగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు మంగళవారం ఎర్రగడ్డ డివిజన్‌లో గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్

● ఆరు కిలోల గంజాయి స్వాధీనం



గంజాయి విక్రయిస్తున్న నిందితులు

హైదర్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఓయో రూమ్‌లో గంజాయి అమ్ముతున్న ముగ్గురిని కేపీహెచ్‌బీ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కాకినాడకు చెందిన సలాది జ్యోతి(31) తుమ్మ అజయ్(27), మట్ట రమేష్(28)తో కలిసి కాకినాడ ప్రాంతం నుంచి గంజాయి తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయించాలని పథకం వేశారు. బాలు అనే వ్యక్తి వద్ద రూ.50 వేలు పెట్టి గంజాయి కొనుగోలు చేసి కేపీహెచ్‌బీ కాలనీ 3వ రోడ్డులో ఓయోలో రూమ్ తీసుకుని అక్కడి నుంచి విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఓయో రూమ్‌పై దాడిచేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని ఆరు కేజీల డ్రై గంజాయితో పాటు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఎన్‌డీపీఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

బైక్‌ను ఢీకొట్టిన స్కూల్ బస్.. యువకుడి మృతి



మృతిచెందిన సతీష్‌రెడ్డి

హైదర్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్కూల్ బస్సును ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఎస్సై శ్రీలతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా ఆత్మకూరు మండలం నారాయణప్ప గూడెంకు చెందిన వంగేటి సతీష్‌రెడ్డి(28) కేపీహెచ్‌బీ కాలనీ వసంత్‌నగర్‌లో భార్యతో కలిసి ఉంటూ ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం సతీష్‌రెడ్డి గోకుల్‌ఫ్లాట్స్ నుంచి కేపీహెచ్‌బీ కాలనీ వైపు వస్తుండగా ఎస్ఎంఆర్ వినయ్ అపార్ట్‌మెంట్స్ వద్ద అతివేగంతో ఎదురుగా వచ్చిన ఓ స్కూల్ బస్ ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో సతీష్‌రెడ్డి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రత్యక్ష సాక్షులు బస్సు నంబర్‌ను పోలీసులకు అందించారు. నంబర్ ఆధారంగా ప్రమాదానికి కారణమైన బస్‌ను సిల్వర్ ఓక్స్ స్కూల్‌కు చెందినదిగా గుర్తించారు. సతీష్‌రెడ్డి భార్య ప్రసన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మీరు మారరా?

- ఎంత అవగాహన కల్పించినా నిర్లక్ష్యం వీడని వాహనదారులు
- రోడ్డు భద్రత నియమాలు పాటించని ప్రజలు
- మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులు


హెల్మెట్ లేకుండా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు(సర్కిళ్లలో)

రాయదుర్గం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ట్రాఫిక్ నియమాలు పాటించట్లేదంటూ నిత్యం వందలాది కేసులు నమోదవుతున్నాయి. అధికశాతం వాహనాలు సరైన పత్రాలు లేకుండానే రోడ్లపై తిరుగుతున్నాయి. చాలా మంది వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు జరిమానాలు చెల్లిస్తున్నప్పటికీ మళ్లీ అదే తీరుగా ప్రవర్తిస్తున్నారు. తల్లిదండ్రులు ద్విచక్రవాహనంపై వెళ్లే సమయంలో హెల్మెట్ ధరించకపోవడం, లైసెన్స్ లేకుండా వెళ్లడం వంటి చర్యలతో వారి పిల్లలు సైతం అదే తీరుగా ప్రవర్తిస్తున్నారని ట్రాఫిక్ అధికారులు అంటున్నారు. పిల్లలను కట్టడి చేయాల్సిన తల్లిదండ్రులే వారిని ప్రమాదాల చెంతకు చేరుస్తున్నారని, అతివేగంతో వెళ్తూ యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. దీనికి తోడు కొందరు తల్లిదండ్రులు సరదా కోసం మైనర్లకు బైక్‌లు, కార్లు ఇస్తుండటంతో, దీనిని అలుసుగా తీసుకుని తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో ప్రధాన రహదారులపై ఓవర్ స్పీడ్‌తో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని, ఈ ప్రమాదాల్లో కొన్నిసార్లు అవతలి వారు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయంటున్నారు.

పెద్దల బాటలోనే పిల్లలు..

పెద్దలు అన్ని పత్రాలు సరిగ్గా ఉంటేనే వాహనాన్ని బయటకు తీసే అలవాటు చేసుకుంటే పిల్లలు సైతం వారినే అనుసరిస్తారని పోలీసులు చెబుతున్నారు. మాదాపూర్, మియాపూర్, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల పాదచారులు, ఎదురుగా వస్తున్న వాహనదారులు గాయాలపాలవుతున్న ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయని వారంటున్నారు. వీరిలో ఎక్కువ మంది ద్విచక్రవాహనాలను నడిపే వారే ఉంటున్నారని చెబుతున్నారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తుండటంతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తుండటంతో ప్రజల్లో కొంతమేర మార్పు వస్తోందని, అయితే పూర్తిస్థాయిలో ప్రజలు మారినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు.

ఇలా చేయాలి..

- పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తమ ఇంట్లో వారికి రహదారి భద్రత నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలి. పిల్లలకు మీకు ఏం తెలుసులే అంటే ఊరుకోవద్దు. కుటుంబంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఎంత నష్టమో వారికి వివరించాలి. మారాం చేసైనా అన్ని జాగ్రత్తలతో వాహనం నడిపేలా చూడాలి.
- డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా ఉండాలి. ఒకవేళ లేకుంటే తీసుకునే వరకు ఊరుకోవద్దు. అనుమతి లేకపోతే పోలీసుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో వివరించాలి.
- వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, కాలుష్య ధ్రువీకరణ పత్రం, చోదక లైసెన్సు, బీమా ధృవీకరణ పత్రం ఇలా అన్ని పత్రాలు ఉంటేనే బయటకు వెళ్లాలని చెప్పాలి.

భద్రత నియమాలు పాటించాలి

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి. తల్లిదండ్రులు తమ పిల్లలకు, పిల్లలు తమ తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు రహదారి భద్రత నియమాలకు అనుగుణంగా నడుచుకోవాలని చెబుతూ ఉండాలి. సరైన పత్రాలు లేని వాహన చోదకులకు జరిమానా విధిస్తున్నాం. ప్రజల్లో మార్పు ద్వారానే ప్రమాదాలను నివారించగలం. పోలీసుల కోసం కాకుండా వాహనదారులు తమ రక్షణ కోసం రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.

- సురేష్, ట్రాఫిక్ సీఐ, గచ్చిబౌలి


జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు


షేక్‌పేటలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

దీపక్‌రెడ్డిని గెలిపించండి: బీజేపీ నేతలు

- జూబ్లీహిల్స్‌లో బీజేపీ నేతల ఎన్నికల ప్రచారం

హైదర్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్‌లో పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరు రమేష్ ఇంటింటకి వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ దీపక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

షేక్‌పేటలో..

రాయదుర్గం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి దీపక్ రెడ్డికి మద్దతుగా షేక్‌పేటలో ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి బీజేపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న యువతి మెడలోంచి బంగారు గొలుసును అపహరించిన నిందితుడిని రామచంద్రాపురం పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం మాదాపూర్ జోన్ అదనపు డీసీపీ ఎన్.ఉదయ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరువులోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని తన తల్లితో కలిసి గత నెల 27న రామచంద్రాపురంలోని డైమండ్ పాయింట్ వద్దకు ఆటోలో వచ్చారు. నెల్లూరు వెళ్తున్న తల్లిని బస్సు ఎక్కించి తిరిగి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ఓ యువకుడు ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కెళ్లిపోయాడు. దీంతో యువతి మెడకు గాయమైంది. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రామచంద్రాపురం పోలీసులు సీసీ టీవీ కెమెరాలను పరిశీలించారు. ప్రత్యేక బృందాలతో గాలించి సంగారెడ్డిలోని శాంతినగర్ ప్రాంతానికి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే సయ్యద్ అబ్దుల్లా (31)ను అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి బంగారు గొలుసుతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డీసీపీ ఎన్.ఉదయ్ రెడ్డి తెలిపారు.

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్

- ఆరు కిలోల గంజాయి స్వాధీనం



హైదర్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఓయో రూమ్‌లో గంజాయి అమ్ముతున్న ముగ్గురిని కేపీహెచ్‌బీ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కాకినాడకు చెందిన సలాది జ్యోతి(31) తుమ్మ అజయ్(27), మట్ట రమేష్(28)తో కలిసి కాకినాడ ప్రాంతం నుంచి గంజాయి తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయించాలని పథకం వేశారు. బాలు అనే వ్యక్తి వద్ద రూ.50 వేలు పెట్టి గంజాయి కొనుగోలు చేసి కేపీహెచ్‌బీ కాలనీ 3వ రోడ్డులో ఓయోలో రూమ్ తీసుకుని అక్కడి నుంచి విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఓయో రూమ్‌పై దాడిచేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని ఆరు కేజీల డ్రై గంజాయితో పాటు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఎన్‌డీపీఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

కోనేరు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. రూ.48 లక్షల నిధులతో మంగళవారం ఫతేనగర్ శివాలయం రోడ్డులోని బతుకమ్మ కోనేరు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో కోనేరు అభివృద్ధికి జీహెచ్ఎంసీ నిధులు మంజూరు చేసిందన్నారు. కోనేరు అభివృద్ధి పనులు పూర్తయితే ఫతేనగర్‌కు వచ్చి నివాసముండే బీహార్, చత్తీస్‌గఢ్, ఒడిశా వాసులు ఛట్ పూజ, తెలంగాణ మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ వేడుకలకు వేదిక అవుతుందన్నారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ నర్సింగ్ ముదిరాజ్, రాము ముదిరాజ్, రాజూముదిరాజ్, శంకర్‌గౌడ్, రాము, కన్యరాజు, కంచి రాజ్‌కుమార్, జ్యోతి, శ్రవణ్, మల్లికార్జున్, కరుణాకర్, కుమారి పాల్గొన్నారు.

మాగంటి సునీతను గెలిపించండి

- ఎర్రగడ్డ ఓటర్లకు కార్పొరేటర్ రవీందర్ రెడ్డి విజ్ఞప్తి

బాలానగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు మంగళవారం ఎర్రగడ్డ డివిజన్‌లో గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్‌ను గెలిపించాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్


కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరుతున్న బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ఓటర్లను కోరారు. ఈ మేరకు మంగళవారం మంత్రి వాకాటి శ్రీహరితో కలిసి వెంగళరావు నగర్, మధురానగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల హామీలను నెరవేర్చుతున్నామని, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

పైప్‌లైన్ రోడ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు : డీసీపీ

జీడిమెట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పైప్‌లైన్ రోడ్డులో జీహెచ్‌ఎంసీ చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు, దారి మళ్లింపులు ఈనెల 3వ తేదీ నుంచి అమలు చేస్తున్నామని మాదాపూర్ జోన్ ట్రాఫిక్ డీసీపీ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. పనులు పూర్తయ్యేవరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్ పరిధిలో సుభాష్‌నగర్-సుచిత్ర, కొంపల్లి వైపు, సాయికొంటా గాజులరామారం, షాపూర్‌నగర్, రంగా-భుజంగ నుంచి సుచిత్ర వైపు వచ్చే ట్రాఫిక్ సాయికొంటా జంక్షన్ కుడివైపునకు వెళ్లాలని, అయోధ్యనగర్ జంక్షన్, సుచిత్ర వద్ద ట్రాఫిక్ మళ్లిస్తారన్నారు. అదే విధంగా మయూరి బార్ జీడిమెట్ల రోడ్డు వైపు, సుభాష్‌నగర్ చివరి బస్టాప్ కుడి వైపు మలుపు తీసుకోవాలని, పిస్తా హౌస్ సమీపంలోని ఓల్డ్‌దివాన్ దాబారోడ్డు నుంచి పైప్‌లైన్ రోడ్డు వైపు జీడిమెట్ల పోలీస్ పరిధిలో సుచిత్ర రోడ్డు లేదా దూలపల్లి గ్రామ రోడ్లను ఎంచుకోవాలని కోరారు. రోడ్డు పనులు సాగుతున్న ప్రాంతాల్లో రోడ్డు మూసివేసినట్టు వివరించారు. ఈ విషయంలో వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

చట్నీ మీద పడిందని చంపేశారు

(3వ పేజీ తరువాయి)

తిరుగుతూ.. ఎల్‌బీనగర్‌కు చేరుకున్నారు. అదే సమయంలో జిల్లెలగూడ నుంచి ఎల్‌బీనగర్ చేరుకున్న ఉప్పల్‌లోని కళ్యాణ్‌పురి ప్రాంతానికి చెందిన మురళీకృష్ణ (45) కారును ఆపి లిఫ్టు అడిగాడు. ఆ యువకులు మురళీకృష్ణను కారులో ఎక్కించుకుని ఉప్పల్‌లోని ఎన్‌జీఆర్‌ఐ దగ్గరకు చేరుకున్నారు. అక్కడ ఓ టిఫిన్ సెంటర్‌లో అందరూ కలిసి టిఫిన్ చేస్తుండగా మురళీకృష్ణ ప్లేట్లోని చట్నీ ఒలికి ఆ యువకుల్లో ఒకరి దుస్తులపై పడింది. దాంతో ఆ యువకులు మురళీకృష్ణతో గొడవ పడ్డారు. అక్కడితో ఆగకుండా వారు అతడిని బలవంతంగా కారులో ఎక్కించారు. కంగారు పడ్డ మురళీకృష్ణ తనను కళ్యాణ్‌పురిలోని తన నివాసం వద్ద దించమని బతిమాలాడు. అయినప్పటికీ తెల్లవారుజాము వరకు కారులోనే తిప్పుతూ అతనిపై దాడికి పాల్పడ్డారు. ఉదయం నాలుగున్నర సమయంలో నాచారం పారిశ్రామికవాడలోని తెలంగాణ ఫుడ్స్ పరిశ్రమ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో కారును పార్క్ చేశారు. అప్పటికే కారులోనే దుండగులు అతనిపై పిడిగుద్దులు గుద్ది తల, వీపు భాగం, చేయి, భుజంపై కొట్టి కత్తితో పొట్టలో పొడిచారు. వారి నుంచి తప్పించుకునేందుకు మురళీకృష్ణ అతికష్టం మీద కారు దిగి పోతుండగా వెంబడించారు. సుమారు 200 మీటర్ల దూరం పరుగెత్తి కిందపడిపోయిన మురళీకృష్ణ ప్రాణాలు విడిచాడు. అక్కడి నుంచి కారులో ఉడాయించిన దుండగులు మార్గం మధ్యలో కత్తిని పడేసి, నీటితో కారును శుభ్రం చేసి మల్లాపూర్‌లోని కేఎల్ రెడ్డి నగర్‌లో పార్కు చేసి పారిపోయారు. పోలీసులు దుండగుల కోసం సోమవారం ఉదయం నుంచే గాలింపు చేపట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మంగళవారం గుర్తించి మౌలాలిలో నలుగురిని అరెస్టు చేశారు. కారును, దాడికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. బాలుడిని సైదాబాద్‌లోని మైనర్ షెల్టర్ హోమ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



దేవేందర్‌నగర్ చౌరస్తాలో అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

వాహనదారుల తీరుతో నిత్యం ట్రాఫిక్ జామ్

గాజులరామారం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : వాహనదారులు చౌరస్తాలో ఇష్టానుసారంగా వెళ్తూ ట్రాఫిక్ జామ్‌కు కారణమవుతున్నారు. గాజులరామారంలోని దేవేందర్‌నగర్ చౌరస్తాలో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ చౌరస్తా నుంచి గాజులరామారం, ప్రగతినగర్, మహాదేవపురం, కూకట్‌పల్లి వైపునకు ద్విచక్ర వాహనాలు మొదలుకొని భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనదారులు ఈ చౌరస్తాలో ఎటువంటి ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఇష్టానుసారంగా దూసుకుపోతుండటంతో ట్రాఫిక్ జామ్ అవుతోందని స్థానికులు చెప్తున్నారు. గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి. అయినా అధికారులు స్పందించకపోవడంపై పలువురు మండిపడుతున్నారు.

ప్రొక్లెయినర్ ఢీకొని హెల్పర్ దుర్మరణం

పేట్‌బషీరాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రొక్లెయినర్ ఢీకొని హెల్పర్ మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జార్ఖండ్‌కు చెందిన బిక్కూరామ్ (28) కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సినీప్లానెట్ వెనుక గల కాసా గ్రాండ్ అపార్ట్‌మెంట్స్ నిర్మాణాల వద్ద గుడిసెల్లో నివాసముంటూ అక్కడే ప్రొక్లెయినర్‌పై హెల్పర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం సెల్లార్‌లోని మట్టిని ప్రొక్లెయినర్‌తో తొలగిస్తున్న డ్రైవర్ మధు.. వాహనం వెనుక ఉన్న బిక్కూ రామ్‌ను గమనించకుండా వెనక్కి తీయడంతో వాహనం తగిలింది. కిందపడి పోయిన అతడిని ప్రొక్లెయినర్ డ్రైవర్, కార్మికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే బిక్కూ రామ్ చనిపోయినట్టు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

కాలనీల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): కొత్తగా ఏర్పడుతున్న కాలనీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని సన్మాన్ ట్రినిటీ విల్లాస్ సంక్షేమం సంఘం సభ్యులు మంగళవారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తమ కాలనీలోని మురుగు నీటి వ్యవస్థ, రోడ్డు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నవీన్, ప్రధాన కార్యదర్శి పట్నాయక్, కోశాధికారి ఎన్.నితిన్, ఉపాధ్యక్షుడు వీరేంద్ర, సంతోష్, అరుణ్ రెడ్డి రామిరెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ..

చింతల్ హెచ్‌ఎంటీలో ఈ నెల 9 నుంచి జరిగే ఉర్సూ ఉత్సవాల వాల్ పోస్టర్‌ను కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు ఎండీ అబ్దుల్ ఖాదర్, ఎండీ రియాజ్, బాబూమియా, ఎండీ రసీద్, గౌస్‌బాయ్, ఛాంద్, షేక్ అలీలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

బస్సు ప్రమాద మృతులకు సీపీఐ నేతల నివాళి

పేట్‌బషీరాబాద్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): చేవెళ్లలోని మీర్జాగూడ గేటు వద్ద సోమవారం జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఏఐటీయూసీ కార్యాలయం వద్ద సీపీఐ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ, ఈ మధ్య కాలంలో బస్సు ప్రమాదాలు జరగడం, మృతుల సంఖ్య ఎక్కువగా ఉండటం సమాజాన్ని కలిచి వేస్తోందన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు హడావడి చేయడం తప్ప క్రమం తప్పకుండా బస్సుల కండీషన్‌ను తనిఖీ చేయడం లేదని, అందు వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్‌రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు హరీష్‌రెడ్డి, మల్లారెడ్డి, ఎల్లయ్య, వెంకటేష్, జంబు, నారాయణ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం: టీడీపీ

షాపూర్‌నగర్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): చేవెళ్లలోని మీర్జాగూడలో బస్సు ప్రమాదానికి ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యమే కారణమని టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ ఆరోపించారు. ఈ ప్రమాదంలో పేద, మధ్యతరగతి కుటుంబాల వారు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. మీర్జాగూడలో రోడ్డు గుంతలు పడి చాలా కాలంగా అధ్వానంగా ఉన్నా అధికారులు మరమ్మతులు చేపట్టలేదన్నారు. రోడ్డుపై ఉన్న గుంతను తప్పించే ప్రయత్నంలో టిప్పర్ అదుపుతప్పి ఆర్టీసీ బస్సును ఢీకొట్టినట్టు వార్తలొచ్చాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

నేడు కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

షాపూర్‌నగర్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సూరారంలోని ఉమామహేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే అభిషేకాలు, జ్వాలా తోరణం, లక్ష దీపారాధన వంటి పూజా కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీకమాస పుణ్య ఫలాన్ని పొందాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

రోడ్డుపై ఇసుక, కంకరతో ప్రమాదాలు

గాజులరామారం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : వర్షానికి రోడ్డుపై ఇసుక, కంకర పేరుకుపోయి వాహనదారులు జారి పడుతున్నారు. గాజులరామారం చిత్తారమ్మదేవి ఆలయం సమీపంలో రోడ్డుపై ఇసుక పేరుకుపోయింది. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించే సమయంలో ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెప్తున్నారు. అధికారులు స్పందించి, రోడ్డుపై పేరుకుపోయిన ఇసుకను తొలగించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక